క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళం

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండలో రేణుకా ఎల్లమ్మ ఆలయం నిర్మాణానికి కరీంనగర్‌కు చెందిన కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ బుధవారం రూ. 10వేలు విరాళం అందించారు. అనంతరం పూజలు చేశారు. కార్యక్రమంలో చాతర్ల కిషన్, రమేశ్, శేఖర్, అనిల్, రాకేశ్, లచ్చయ్య, అంజయ్య, రవి, ప్రదీప్, గంగారాం అరుణ్, బాబు, నవీన్ పాల్గొన్నారు.

రణభేరి సభను జయప్రదం చేయండి

చొప్పదండి: మండలకేంద్రంలో ఆగస్టు 6న నిర్వహించే బహుజన రణభేరీ సభను జయప్రదం చేయాలని బీఎస్పీ మహిళా జోన్ కన్వీనర్ జన్ను స్వరూప కోరారు. ఈమేరకు మండలకేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బుధవారం రణభేరీ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. బహుజన రణభేరీ సభకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో కొంకటి శేఖర్, మంద రవీందర్, ఇరుగురాల రమేశ్, కాంపెల్లి రాజు, తిరుపతి, రాజేందర్, షమీమ్, రోహిత్, మహేందర్, నవీన్, శ్యామ్, రిషి, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'క్లస్టర్ మీట్'

చొప్పదండి: మండలకేంద్రంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో నేటినుంచి రెండు రోజులు క్లస్టర్ స్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు జేఎన్‌వీ ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు. తొలిరోజు ఫ్లాగ్ మార్చ్‌తో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, ఎమ్మెల్యే రవిశంకర్ క్రీడలు ప్రారంభిస్తారన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి

వీణవంక: సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి అన్నారు. ఘన్ముక్కులలో మాట్లాడుతూ..వీఆర్ఏలను రెగ్యూలర్ చేయడంతో ఎంతో మందికి లబ్ధిచేకూరిందన్నారు. వీఆర్ఏలు కేసీఆర్‌కు రుణపడి ఉంటారని, ఎన్నోఏళ్లుగా వెట్టిచాకిరి చేశారని, గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ వారికి అండగా నిలిచారన్నారు. అదేవిధంగా ఆసరా పింఛన్లు అదనంగా మరో రూ.వెయ్యి పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రస్ సీఎం కేసీఆర్ అని కొనియాడారు. రానున్న రోజుల్లో హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఆయనవెంట పలువురు కార్యకర్తలు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చొప్పదండి: మండలకేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఎంపీపీ చిలుక రవీందర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారం రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో భోజననిర్వహణ, వరదనీటి ప్రవాహం, కార్యాలయ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను శుభ్రం చేసుకోవాలని కోరారు. హాస్టల్ వార్డెన్ సత్యం, సిబ్బంది తదితరులువెంట ఉన్నారు.

యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కృష్ణబాబు



సన్మానిస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

తిమ్మాపూర్: మానకొండూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా బోయిని కృష్ణబాబును నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. కృష్ణబాబు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానని, రాబోయే ఎన్నికల్లో కవ్వంపల్లి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. తన నియమాకానికి సహకరించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ జిల్లా అధ్యక్షుడు, యూత్ రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా మండల నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

చెక్కు అందజేత



జమ్మికుంట: మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన చిలుక ప్రశాంత్ అనే యువకుడు గతేడాది జనవరి 6న ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో మృతిచెందగా, మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి సబ్‌స్టేషన్‌లో హుజూరాబాద్ ఏడీఈ రాజేందర్, కేడీసీసీ వైస్‌చైర్మన్ పింగిళి రమేశ్ ఆధ్వర్యంలో మృతుడి తల్లిదండ్రులు చిలుక కుమారస్వామి, కోమల దంపతులకు రూ.5లక్షల చెక్కును బుధవారం అందించారు. మృతుడు మండలంలో వావిలాల, గుంపుల క్రాస్‌రోడ్డు వద్ద బిర్యాని సెంటర్ నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ రవీందర్ యాదవ్‌పాల్గొన్నారు.

డబుల్‌రోడ్డుకు మోక్షమెప్పుడో?

- రూ.91 కోట్లు విడుదలకు జీవో
- నేటి వరకు కలుగని మోక్షం
- ప్రయాణికుల అవస్థలు



గుండ్లపల్లి- గునుకులకొండాపూర్ గ్రామాల మధ్య రహదారి దుస్థితి

గన్నేరువరం: రాజీవ్ రహదారి గుండ్లపల్లి స్టేజీ నుంచి మండలకేంద్రం గన్నేరువరం వరకు ప్రధాన బీటీరోడ్డు సక్రమంగా లేక ప్రజలు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. మండలం ఏర్పడి ఆరేళ్లు పూర్తైనా రహదారి పనులు పూర్తిస్థాయిలో చేపట్టలేదు. కేవలం రహదారిపై ఏర్పడిన గుంతలను పూడుస్తు కాలం వెళ్లదీస్తున్నారు. దీంతో మరమ్మతులు చేపట్టిన కొంతకాలానికి మళ్లీ సమస్య యథాతదంగా మారింది. ఈ క్రమంలో గతేడాది డిసెంబర్‌లో సీఎం కేసీఆర్ కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఈ రహదారి పరిస్థితిని ఆయన దృష్టి తీసుకెళ్లారు. దీంతో రహదారి నిర్మాణానికి రూ.67 కోట్ల నిధులకు జీవో విడుదల చేయాలని సీఎస్‌కు ఆదేశించినట్లు తెలిపారు. ఈ వ్యయంకాస్త ప్రస్తుతం రూ.91కోట్లకు చేరడంతో జీవో విడుదల చేశారు. కాని నేటివరకు పనులకు మోక్షం కలుగక గుంతల రహదారిపై ప్రయాణం నరకంగా మారింది.

ప్రధాన రహదారి..

గుండ్లపల్లి నుంచి వయా గన్నేరువరం మీదుగా రాజన్నా సిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం పొత్తూరు వరకు సుమారు 21 కిలోమీటర్ల ఆర్అండ్‌బీ రహదారి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 2016, అక్టోబర్ 11న జిల్లాలు, మండలాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టడంతో 13 గ్రామ పంచాయతీలతో కలిపి గన్నేరువరం గ్రామాన్ని మండలకేంద్రంగా గుర్తించారు. 12న మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ ఏర్పాటుచేశారు. ఇదే సమయంలో డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హామీఇచ్చారు. మండలకేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు డబుల్‌రోడ్డు ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీంతో డబుల్‌రోడ్డు కళ నేరవేరుతోందని ప్రజలు ఆశపడ్డారు. కానీ నిరాశే మిగిలింది మండలంలో ప్రస్తుతం 16 గ్రామపంచాయతీలు ఉండగా ఈ గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రం కరీంనగర్‌కు వెళ్లాలంటే గుండ్లపల్లి నుంచే ప్రయాణించాలి. దీంతో ఇదీ ప్రధాన రహదారిగా మారింది. కాగా గతేడాదిగా ఈ రహదారి అధ్వానంగా మారడంతో పాటు రెండేళ్లుగా కురిసిన భారీవర్షాలకు మరింత రహదారి దుర్భరంగా మారింది. దీంతో రహదారి నిర్మాణానికి సోషల్ మీడియాలో జోరుగా చర్చ కూడా సాగింది. త్వరగా డబుల్ రోడ్డు నిర్మించాలని ప్రజలు, యువజన సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు పాదయాత్రలు, ధర్నాలు చేశారు.

జీవో విడుదలై 7 నెలలు

డబుల్‌రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని జీవో వచ్చి ఏడు నెలలు గడిచిపోయింది. కాగా గతేడాది డిసెంబర్‌లో గుండ్లపల్లి నుంచి గునుకులకొండాపూర్ వరకు అధ్వానంగా ఉన్న బీటీరోడ్డు తొలంగించారు. ఈ తరుణంలో డబుల్‌రోడ్డు నిర్మాణానికి జీవో రావడంతో పనులు నిలిపివేశారు. అనంతరం ఈ రహదారిపై తాత్కాలికంగా మట్టిపోశారు. ఈ లోపు కాలం గడిచింది. వర్షకాలం వచ్చింది. 15రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ రెండు గ్రామాల రహదారి బురదమయంగా మారి చిత్తడిగా తయారైంది. మండలకేంద్రం వరకు ఉన్న బీటీరోడ్డుపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణికులు రాకపోకలుకు అవస్థలు పడుతున్నారు. డబుల్‌రోడ్డు నిర్మాణానికి ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ప్రతిపక్షాలు, ప్రజ లు విమర్శిస్తున్నారు. అధికారులు మాత్రం టెండర్ పక్రియ పూర్తిచేశామని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని అంటున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



గుండ్లపల్లి నుంచి మండలకేంద్రం గన్నేరువరంకు వెళ్లే రహదారి ఆధ్వానంగా మారింది. గుంతలమయమైన రోడ్డుపై ప్రజలు, విద్యార్థులు ప్రయాణించేందుకు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామంటున్నారు. కానీ ఇంత వరకు పనులు ప్రారంభించలేదు. పనులు త్వరగా ప్రారంభించి ఇబ్బందులు తొలగించాలి.

– శ్రీశైలం, చొక్కాలపల్లి

'గ్రామపంచాయతీ సిబ్బందిపై పట్టింపేది?'



గన్నేరువరంలో కవ్వంపల్లి సంఘీభావం



ఇల్లందకుంటలో దున్నపోతుకు వినతిపత్రం ఇస్తున్న జీపీ కార్మికులు

మానకొండూర్‌రూరల్/గంగాధర/రామడుగు/ఇల్లందకుంట/శంకరపట్నం/చిగురుమామిడి/గన్నేరువరం: హుజూరాబాద్, మానకొండూర్, చొప్పదండి నియోజవర్గాల్లో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేపడుతున్న సమ్మె బుధవారం 21వరోజుకు చేరింది. ఈ సందర్భంగా జీపీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని వినూత్నరీతిలో నిరసనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా గంగాధర మండలంలో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. పంచాయతీ కార్మికుల నిరసనకు మేడిపల్లి సత్యం సంఘీభావం తెలిపారు. కార్మికుల సమస్య పరిష్కరించేంత వరకు అండగా ఉంటామన్నారు. రామడుగులో జీపీ కార్మికులు చేపడుతున్న సమ్మెకు కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొయ్యడ సృజన్‌కుమార్ మద్దతు తెలిపారు. ఇల్లందకుంట మండలకేంద్రంలో దున్నపోతుకు వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. వీరికి జీపీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యద ర్శి కొప్పులశంకర్ మద్దతు తెలిపారు. మానకొండూర్ మండలకేంద్రంలో ఉరితాళ్లతో ఉరేసుకుని నిరసన తెలిపారు. శంకరపట్నం మండలంలోని కేశవపట్నంలో జీపీ కార్మికులు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. గన్నేరువరంలో జీపీ కార్మికుల సమ్మెకు డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ సంఘీభావం తెలిపారు.



గంగాధర: సంఘీభావం తెలుపుతున్న సత్యం



రామడుగు: మద్దతు తెలుపుతున్న సత్యప్రసన్న



ఉరితాళ్లతో నిరసన తెలుపుతున్న కార్మికులు

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ నిరసన





నీటిలో నిరసన తెలుపుతున్ననాయకులు

గన్నేరువరం: గన్నేరువరం–చొక్కారావుపల్లె గ్రామాల్లోని పెద్దచెరువు మత్తడి వద్ద హైలెవల్ వంతెన నిర్మించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్ డిమాండ్‌చేశారు. ఈ సందర్భంగా చెరువు మత్తడి వద్ద బుధవారం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఎ మ్మెల్యే రసమయి బాలకిషన్ చిత్రపటానికి ఉరితీసి, నీటిలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. డబుల్‌రోడ్డుతో పాటు బ్రిడ్జి నిర్మాణాలకు రూ. 71కోట్లు నిధులు వచ్చాయంటూ గొప్పలు చెబుతున్న ఎమ్మె ల్యే పనులు ఎందుకు ప్రారంభించడం లేదన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో చెరువు మత్తడి దుంకుతుండడంతో రాకపోకలకు ప్రజలు, రైతులు ఇబ్బందు లు పడుతున్నారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. త్వరగా పనులు ప్రారంభించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు చింతల శ్రీధర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలుపుల రవీంద ర్, బీసీ, ఎస్సీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మా ర్గం మల్లేశం, మాతంగి అనిల్, నల్లా చంద్రారెడ్డి, బీసీసెల్ జిల్లా కార్యదర్శి కూన కొమురయ్య, పర్శ రాములు, వేదిర విజేందర్, గంగాధర అంజీ, మల్లికార్జున్, దేశరాజ్ అనిల్, గంప మహేశ్, మంగారపు అనిల్, ముడికె అజయ్, పెంకర్ల ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టుశిక్షణను సద్వినియోగం చేసుకోండి



కుట్టుశిక్షణను ప్రారంభిస్తున్న ఎంపీపీ కవిత

రామడుగు: మండలంలోని కొక్కెరకుంటలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కలిగేటి కవిత కోరారు. స్థానిక అంబేడ్కర్ హాలులో రైజింగ్ సన్‌యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టుశిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. మహిళ ఆర్థికాభివృద్ధికి కుట్టుశిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఉమెన్స్ డెవలప్‌మెంట్ సొసైటీ, హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్, వీఫర్‌నీడ్, యూఎస్ఏ సహకారంతో కుట్టుశిక్షణ కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జవ్వాజి హరీశ్, గజ్జెల అశోక్, చిలుముల రమేశ్, జేరిపోతుల నర్సయ్య, మాధవి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి'

చొప్పదండి: దేశ వ్యాప్తంగా 25శాతం ఉన్న ఓసీ జనాభాకు అనుగుణంగా ఆర్థికంగా, వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు విద్యా, ఉద్యోగాల్లో నష్టం కలుగకుండా రూపొందించిన 10శాతం రిజర్వేషన్లపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడారని చొప్పదండి పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుర్రం రవీందర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. జీవన్‌రెడ్డి రాజకీయ లబ్ధికోసం ఓసీలను అవమానించాడన్నారు. ఎమ్మెల్సీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే జరిగిందని, రాష్ట్రంలో ఓసీ జనాభా 19శాతం వరకు ఉన్నట్లు తేలిందని, అవగాహన రాహిత్యంతో ఇతర కులాల సానుభూతి కోసం జీవన్‌రెడ్డి ఓసీలను కించపరచడం దారుణమన్నారు ఆర్థిక వెనుకబాటు ఉన్న ఓసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు 2006లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రిటైర్డ్ మేజర్ జనరల్ ఎస్ఆర్. సిన్హా ఆధ్వర్యంలో కమిటీ వేయడాన్ని జీవన్‌రెడ్డి మరిచిపోయినట్లున్నారని ఎద్దేవాచేశారు. ఓసీలకు క్షమాపణ చెప్పకుంటే రాజకీయ సమాధి చేయడం ఖాయమని హెచ్చరించారు.

గొర్రెల కాపారులకు కవర్లు అందజేత

గన్నేరువరం: మండలంలోని హన్మజిపల్లెలోని గొర్రెల కాపారులకు బుధవారం ఎంఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి కవర్లు అందించారు. గొర్రెల కాపారులు నిత్యం వర్షంలో తడుస్తూ అనారోగ్యానికి గురికాకుండా కవర్లను ఫౌండేషన్ ద్వారా అందించినట్లు తెలిపారు. బూట్ల జగన్, వీరగోని వెంకటేశ్, యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, బామండ్ల రాజు, బూంపెల్లి గోవర్ధన్‌రెడ్డి, కాంతాల స్వామిరెడ్డి, కాంతాల శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత బస్‌పాసులు పంపిణీ

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కందుగుల గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం గౌరిశెట్టి వెంకటాచలం జ్ఞాపకార్థం సోమేశ్వర్ ఉచితంగా 106మంది దివ్యాంగులకు బస్‌పాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లి రాజయ్య తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీకి పక్కా భవనం నిర్మించాలి



అంబేడ్కర్ భవనంలో అంగన్‌వాడీ సెంటర్

వీణవంక: మండలంలోని మామిడాలపల్లి ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీసెంటర్‌కు పక్కా భవనం లేక చిన్నారులు, గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్‌యూఐ మండల నాయకులు గుండేటి మహేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పక్కా భవనం లేక కాలనీలోని అంబేడ్కర్ యువజన సంఘం భవనంలో కాలం వెల్లదీస్తున్నారని, కనీస మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదుచేశామని, ఇటీవల మామిడాలపల్లికి వచ్చిన అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌కు విన్నవించామని అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. గతంలో పక్కాభవనానికి నిధులు మంజూరైన భవనం నిర్మించలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్‌యూఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

విధి నిర్వహణలో మంచిగుర్తింపు తెచ్చుకోవాలి



శకుంతలను సన్మానిస్తున్న జీవీ. రామకృష్ణారావు

మానకొండూర్: మండలకేంద్రంలోని ప్రభుత్వపాఠశాలలో విధులు నిర్వహిస్తున్న అటెండర్ జె.శకుంతల ఉద్యోగ విరమణ కార్యక్రమం గురువారం మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు హాజరై శకుంతలను సన్మానించి అభినందించారు. ఉద్యోగ విరమణ ప్రతీ ఉద్యోగికి తప్పనిసరని అన్నారు. విధి నిర్వహణలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, హెచ్ఎం రాణా ప్రతాప్, టీచర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పీఏకు సుడా చైర్మన్ పరామర్శ

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పీఏ చెన్నమాధవుని వరప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం సుడా చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ. రామకృష్ణారావు పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును, ప్రస్తుత ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీలైనంతగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు శాతరాజు యాదగిరి, ధర్మేందర్, కిన్నెర సారయ్య, మల్లం అనిల్, కుమార్ ఉన్నారు.

ఘనంగా రిజర్వేషన్ డే



నివాళులర్పిస్తున్న నాయకులు

గంగాధర: మండలంలోని మధురానగర్ చౌరస్తాలో బుధవారం బీఎస్పీ ఆధ్వర్యంలో రిజర్వేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటిసారి బ్రాహ్మనేతర కులాలకు 50శాతం రిజర్వేషన్ కల్పించి కొల్హాపూర్ ఆస్థానంలో అన్నివర్గాలకు సమానమైన వాటా కల్పించిన చత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ప్రతిపాదనలతోనే బీఆర్.అంబేడ్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్‌లను ప్రవేశ పెట్టారని బీఎస్పీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పొత్తూరి సురేశ్, గజ్జెల సతీశ్, మహేశ్ పాల్గొన్నారు.

కొండపల్కలలో గ్రామసభ



ఆర్థిక లావాదేవీలపై చర్చిస్తున్న సభ్యులు

మానకొండూర్: మండలంలోని కొండపల్కలలో గ్రామైఖ్య సంఘాల మహాసభ బుధవారం నిర్వహించారు. గ్రామంలోని గ్రామైఖ్య సంఘాల సభ్యులు ఈ మహాసభకు హాజరుకాగా, 20222–23 సంవత్సరంలో జరిపిన సంఘం ఆర్థిక లావాదేవీలపై చర్చించారు. గ్రామైఖ్య సంఘం ద్వారా తీసుకున్న రుణాలు, భవిష్యత్‌లో సంఘాల అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలు చర్చించారు. సీసీ చంద్రమౌళి ఈ సందర్భంగా మహాసభలో 2022–23కు సంబంధించిన నివేదికలను చదివి వినిపించారు. వీవోఏలు గ్రామైఖ్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కరీంపేటలో వైద్యశిబిరం



కరీంపేటలో పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

శంకరపట్నం: మండలంలోని కరీంపేటలో బుధవారం కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం హోమియో వైద్యురాలు సంధ్య వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు, ఇంటిపరిసరాల్లో నీరునిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం మల్లిక, అర్చన, ఆశాకార్యకర్త లక్ష్మి పాల్గొన్నారు.

పాన్ షాపులో చోరీ

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామంలో ఓ పాన్ షాపులో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన మొలుగూరి సత్యనారాయణ పాన్ షాపు నిర్వహిస్తున్నాడు. మంగళవారం రాత్రి వర్షం కురవడంతో రూ.14 వేలు, సెల్‌ఫోన్‌ను దుకాణంలోనే పెట్టి, తాళం వేసి, ఇంటికి వెళ్లాడు. బుధవారం వెళ్లి చూడగా తాళం పగులగొట్టి ఉంది. డబ్బు, ఫోన్ కనిపించలేదు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

ఎల్లమ్మ తల్లి ఆలయంలో..

మానకొండూర్: మండలంలోని చెంజర్ల రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు పడ్డారు. ఆలయ తాళం పగులగొట్టి, అమ్మవారి విగ్రహంపై ఉన్న బంగారు ఆభరణాలు, మెట్టెలు ఎత్తుకెళ్లారని గౌడ సంఘం నాయకులు తెలిపారు. ఈ ఘటనపై బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

'అపూర్వ' హరితం



ప్రభుత్వ కళాశాలలో మొక్క నాటుతున్న 1986-88 బ్యాచ్ ఎంపీసీ, బైపీసీ పూర్వవిద్యార్థులు

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన 1986–88 బ్యాచ్ ఎంపీసీ, బైపీసీ పూర్వవిద్యార్థులు తహసీల్దార్ కోమల్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిర్మల, పూర్వవిద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.